అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

జక్కల్‌దాని తండా ప్రాథమిక పాఠశాలలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

బాన్సువాడ రూరల్/ నస్రుల్లాబాద్/ నిజాంసాగ ర్, జూన్ 21 : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పనులను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బాన్సువాడ మండలంలోని జక్కల్‌దాని తండా ప్రాథమిక పాఠశాలను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో చేపడుతున్న పనులను పరిశీలించారు. పనులు నాణ్యతతో చేపట్టి పూర్తి చేయాలని చెప్పారు. అనంతరం గ్రామంలో చేపడుతున్న మిషన్‌భగీరథ సర్వే వివరాలను ఎంపీడీవో బషీరుద్దీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పండరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ సర్వే వందశాతం పూర్తి చేశామని వారు కలెక్టర్‌కు వివరించారు. ఆయన వెంట డీఎల్‌పీవో నాగరాజు, ఎంపీపీ దొడ్ల నీరజావెంకట్రాంరెడ్డి, ఎంపీవో సత్యనారాయణరెడ్డి, మండల విద్యాధికారి నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు. నస్రుల్లాబాద్‌లోని నర్సరీని, అమ్మ ఆదర్శ పాఠశాలను అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలించి మొక్కలు ఎండిపోకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నీలావతి, ఎంపీవో రాము, ఏపీవో సౌజన్య, పంచాయతీ కార్యదర్శి రాజేశ్ తదితరులు ఉన్నారు. నిజాంసాగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ఈనెల 26వ తేదీ వరకు పనులు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో డీపీవో శ్రీనివాస్ రావు, డీఎల్పీవో నాగరాజు, ఎంపీడీవో గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు సభ్యత్వ నమోదులో పాల్గొనాలి

కామారెడ్డి, జూన్ 21 : జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్‌లో శుక్రవారం టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగీ, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలని సూచించారు. హెల్త్ కార్డు, ఈహెచ్ఎస్ స్కీం అమలుపై కేంద్ర సంఘబాధ్యులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి సాయిలు, కేంద్ర సంఘం కార్యదర్శి నాగరాజు, సహాధ్యక్షుడు దేవరాజు, ఉపాధ్యక్షుడు సాయిలు, శ్రవణ్, పోచయ్య, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి సంఘ నాయకులు

కామారెడ్డి, జూన్ 21 : నీట్ పరీక్షను రద్దు చేయాలని, ఎన్‌టీఏను తొలగించాలని కోరుతూ విద్యార్థి సంఘ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదుట కేంద్ర దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎన్‌టీఏ అధికారులు కలిసి కుట్ర పన్ని పేపర్ లీకేజ్ చేశారన్నారు. బీహార్, గుజరాత్ రాష్ట్రంలో పేపర్‌ను రూ.30 నుంచి రూ.40 లక్షలకు అమ్ముకున్నారని అన్నారు. ఈ నెల 14న విడుదల చేయాల్సిన ఫలితాలు 4వ తేదీన ఎవరికీ తెలియకుండా ఎందుకు విడుదల చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘనాయకులు ఐరేని సందీప్, ముదాం అరుణ్, విఠల్, సురేశ్, మణికంఠ, భరత్ సాయి, శ్యామ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఏఈపై కలెక్టర్‌కు ఫిర్యాదు

భిక్కనూరు, జూన్ 21 : ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్‌పై కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌కు ఫిర్యాదు చేసినట్లు భిక్కనూరు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. మండల కేంద్రం నుంచి గిద్ద దళితవాడకు వెళ్లే దారిలో విద్యుత్ స్తంభం ఉండడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై విద్యుత్ అధికారులకు తెలియజేసినా వారు పట్టించుకోవడం లేదన్నారు. దీంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

నీటి సమస్య రాకుండా చూడాలి

భిక్కనూరు, జూన్ 21 : గ్రామాల్లో నీటి సమస్య రాకుండా చూడాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. భిక్కనూరు మండలం కంచర్ల గ్రామాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. గ్రామంలోని పాఠశాలలో ఉన్న బోరు మోటరు తరచూ కాలిపోతున్నదని, ఈ విషయాన్ని విద్యుత్ శాఖ ఏఈకి విన్నవించగా స్పందించడం లేదన్నారు. ఈ విషయమై కలెక్టర్‌కు నివేదిక పంపిస్తామని తెలిపారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

యోగాసనాలు వేస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జూన్ 21: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని పలువురు యోగా గురువులు అన్నారు. అంతర్జాయతీ యోగా దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో విద్యార్థులు ఆసనాలు వేశారు. యోగా విశిష్టతను, ఆవశ్యకతను శిక్షకులు వివరించారు. యోగా రోజువారి జీవితంలో భాగం కావాలన్నారు. కామారెడ్డిలోని జిల్లా కోర్టు ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజూ యోగా చేస్తే ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సీహెచ్.వీ.ఆర్.ఆర్ వరప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రతిరోజూ 15, 20 నిమిషాలు యోగాకు కేటాయిస్తే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని, ఎటువంటి సమస్యలూ రావన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి లాల్‌సింగ్ శ్రీనివాస్ నాయక్, జూనియర్ సివిల్ జడ్జి దీక్ష సుధాకర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజగోపాల్‌గౌడ్, జిల్లా కోర్టు సూపరింటెండెంట్ భుజంగరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పర్యవేక్షణ అధికారి చంద్రసేనారెడ్డి, న్యాయవాదులు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు. యోగా చేయడంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, నిజామాబాద్ పతాంజలి యోగా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో 10 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ఉచితంగా యోగా శిక్షణ ఇచ్చిన గురువులను సత్కరించారు. కార్యక్రమంలో సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మానాయక్, పతంజలి యోగాసమితి అధ్యక్షుడు రాంరెడ్డి, యోగా గురువులు అంజయ్య గుప్తా, అనిల్‌కుమార్, అంతిరెడ్డి, గంగారెడ్డి, రాంచంద్రం, పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడ పట్టణంలోని సరస్వతి శిశు మందిర్‌లో యోగా డేను నిర్వ హించారు. బీబీపేట్‌లోని టీఎస్ఎన్ఆర్ పాఠశాలలో శుక్రవారం ప్రపంచ యోగా డే సందర్భంగా యోగా గురువు బండి రాములును సమితి సభ్యులు సన్మానించారు. మాచారెడ్డి మండలం ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. బీజేపీ నాయకుడు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మాచారెడ్డిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. నస్రుల్లా బాద్ మండలంలోని సంగం, అంకోల్ తండా గిరిజన ఉన్నత పాఠశాలలో, భిక్కనూరు మండలం జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, దోమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో, ఎల్లారెడ్డిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో యోగాడేను నిర్వహించారు. ఎల్లారెడ్డి కోర్టు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయమూర్తి హారిక, యోగాచార్యుడు నాగరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. గాంధారి మండలంలోని తిమ్మాపూర్, కాటేవాడి తండా, గండివేట్ తండాల్లోని పాఠశాలల విద్యార్థులతో కలిసి ఎంపీడీవో రాజేశ్వర్ యోగాసనాలు వేశారు. నాగిరెడ్డిపేట, గోపాల్‌పేట తదితర గ్రామాల్లో యోగాడేను నిర్వహించారు. సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. రామారెడ్డిలో చేతన యోగా గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామస్తులతో యోగాసనాలు వేయించారు. యోగా శిక్షకుడు లింగాపురం బాల్‌రాజ్ యోగాతో కలిగే లాభాలను వివరించారు. యోగా సాధన చేసిన వారికి చేతన యోగా గ్రూప్ సభ్యులు ఆవు పాలు, పండ్లు పంపిణీ చేశారు. లింగంపేట బాలుర ఉన్నత పాఠశాల, కస్తూర్బా గురుకులంతోపాటు సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. మద్నూర్‌లో యోగా శిక్షకుడు సంజయ్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ యోగా సాధన చేయాలన్నారు. పెద్దకొడప్‌గల్‌లో నిర్వహించిన యోగా దినోత్సవంలో ఎంపీడీవో సూర్యకాంత్, ఏపీవో సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలోని బాలాగౌడ్ ఫంక్షన్‌హాల్‌లో యోగా చేస్తున్న సాధకులు

కాటేవాడీ తండాలో ఉపాధి హామీ సిబ్బందితో కలిసి యోగా చేస్తున్న గాంధారి ఎంపీడీవో రాజేశ్వర్

రామారెడ్డిలో యోగా సాధన చేస్తున్న చేతన యోగా గ్రూప్ సభ్యులు

మాచారెడ్డిలో యోగా ఆసనాలు వేస్తున్న ఆయా గ్రామాల ప్రజలు

మహిళ లను ఆర్థికంగా బలోపేతం చేయాలి

కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, జూన్ 21 : మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టిందని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో డీపీఎంలు, ఏపీఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు శుక్రవారం శిక్షణా తరగతులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి లక్ష్యంతో మహిళా శక్తి ద్వారా 14 రకాల కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. అందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టు పనిని వారికే అప్పగించిందని చెప్పారు. జిల్లాలో 128 కేంద్రాల ద్వారా 1,997 మంది మహిళా సంఘ టైలర్లచే 77,550 దుస్తులు కుట్టిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు 83 శాతం దుస్తులు పాఠశాలలకు అందజేశామని చెప్పారు. మిగతా దుస్తులను ఈ నెల 25లోగా కుట్టించి అందజేయాలని ఏపీఎం, సీసీలకు సూచించారు. త్వరలో రెండో జత ఏకరూప దుస్తులు కుట్టేందుకు అదనంగా టైలర్లను గుర్తించి జిల్లా, మండల స్థాయిలో శిక్షణ ఇవ్వాలన్నారు. మహిళా శక్తి కింద 14 రకాల కార్యకలాపాలు చేపట్టేందుకు మండలాల వారీగా కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యాచరణ ప్రకారం వివిధ మండలాల్లో 725 గ్రామ సమాఖ్యల్లోని 17,158 మంది స్వయం సహాయక సంఘాల ద్వారా రూ.186 కోట్ల 43 లక్షల పెట్టుబడులతో 17,960 యూనిట్లు నెలకొల్పడమే లక్ష్యంగా ఇప్పటి నుంచే శ్రమించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డీఆర్డీవో చందర్, లీడ్ బ్యాంక్ అధికారి రవి కాంత్, డీడీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ సార్‌కు ఘన నివాళి

ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

కామారెడ్డి, జూన్ 21 : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభు త్వ డిగ్రీ కళాశాలలో ఆయన చిత్ర పటానికి అధ్యాపకులు శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కిష్టయ్య, అధ్యాపకులు శంకరయ్య, శ్రీనివాస్, గణేశ్, శివకుమార్, రాములు, శ్రీనివాసరావు, లక్ష్మణ్ చారి, శారద, శ్రీలత, ఫర్హీన్ ఫాతిమా, సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యా, వైద్యానికి అధిక ప్రాధ్యాన్యత

అధికారులతో మాట్లాడుతున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

బాన్సువాడ, జూన్ 21 : వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు, డాక్టర్లు అందరూ సమన్వయంగా పని చేయాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావు అన్నారు. జుక్కల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైద్య శాఖ అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వైద్యుల కొరత ఉన్న చోట నియామకాలు చేపడతామన్నారు.

ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

కామారెడ్డి, జూన్ 21 : జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన మందులు అందజేశారు. సీనియర్ సిటిజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు రాజన్న, కార్యదర్శి రఘుకుమార్, కరస్పాండెంట్ డాక్టర్ నరసింహా, జిల్లా హెల్త్ కోఆర్డినేటర్ డాక్టర్ విక్రమ్, డాక్టర్ సౌమ్య, లత, ప్రణవి, ప్రతినిధులు రాంరెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

కల్చరల్ క్లబ్ ఏర్పాటు

కామారెడ్డి, జూన్ 21 : కేంద్ర సాంస్కృతిక, మానవ వనరుల శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో కల్చరల్ క్లబ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మెజిస్ట్రి వారు అందించిన చిత్రపటాలు, వీడియో, ఆడియో క్లిప్పులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిరెడ్డి ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు రామకృష్ణ, ప్రతాప్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, ప్రభాకర్, ఉమాదేవి, రాజ్యలక్ష్మి, సుశీల, రవి, స్వప్న, గోపాల్, సుల్తాన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

బాన్సువాడలో ఓ మోస్తరు వర్షం

బాన్సువాడ, జూన్ 21 : బాన్సువాడలో ఓ మోస్తరు తొలకరి జల్లులు కురిశాయి. శుక్రవారం ఉదయం నుంచి మబ్బు లు పట్టి మోస్తరు వర్షం కురిసింది. బాన్సువాడలో కురిసిన చిన్న పాటి వర్షానికి డ్రైనేజీలలో నీరు నిలిచింది. పట్టణంలోని ప్రభుత్వ దవాఖాన లైన్‌లో, ఎస్‌బీహెచ్ బ్యాంకు వరకు, గిరిజన బాలికల వసతి గృహం ఎదురుగా వర్షపు నీరు నిలిచింది. వర్షాకాలం ప్రారంభం కావడంతో డ్రైనేజీలను శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ఐఐఎం సీటు సాధించిన

విద్యార్థినికి సన్మానం

నాగిరెడ్డిపేట, జూన్ 21: మండలంలోని మెల్లకుంట తండాకు చెందిన రమావత్ వీణ ఒడిస్సా రాష్ట్రంలోని ఐఐఎం సంబల్పూర్‌లో ఎంబీఏ సీటు సాధించింది. గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి వీణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ సైనిక శిక్షణ కాలేజీలో చదివిన గిరిజన బాలిక ఐఐఎం సంబల్పూర్‌లో ఉచిత సీటు సాధించడం అభినందనీయమన్నారు. ఆయనవెంట తాజా మాజీ సర్పంచ్ కేసీ, నాయకుడు వసూరాం తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి

బేగంపూర్ తండాలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో సూర్యకాంత్

పెద్దకొడప్‌గల్, జూన్ 21: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి, మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో సూర్యకాంత్ అన్నారు. మండలంలోని బేగంపూర్ తండా పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా మరుగుదొడ్లు, తాగునీటి వసతి, విద్యుత్ తదితర పనులను వేగంగా పూర్తిచేయాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఉపాధ్యాయులు, భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం అరుణజ్యోతి, పంచాయతీ కార్యదర్శి ఇందల్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ దుకాణాల్లో తనిఖీలు

లింగంపేటలోని మెడికల్ షాపులో తనిఖీ చేస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డి

లింగంపేట, జూన్ 21: మండలకేంద్రంలోని మెడికల్ దుకాణాలను శుక్రవారం కామారెడ్డి జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిషేధిత మాత్రల నియంత్రణ కోసం ఆకస్మికంగా దుకాణాలు తనిఖీ చేస్తున్నట్లు వివరించారు. నిద్ర మాత్రలు, నిషేధిత మందులు, సిరప్‌లు విక్రయించరాదని సూచించారు. మెడికల్ దుకాణాల్లోని స్టాక్, విక్రయాల వివరాలను పరిశీలించారు. అబార్షన్ల కోసం వినియోగించే కిట్లను విక్రయించరాదని సూచించారు. సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి గ్రామంలో నిషేధిత మందులు విక్రయిస్తున్న రెండు దుకాణాలను సీజ్ చేసినట్లు వెల్లడించారు. దుకాణాల్లో శాంపిల్ మందులు అమ్మకూడదన్నారు. మందుల విక్రయాలకు సంబంధించి బిల్లుల నిర్వహణ సక్రమంగా లేని దుకాణాల యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **GANGARAM SOLLA**, R/o. H.No. 1-10/2, Bejjora, (M) Bheemgal, (D) Nzb. Changed my Surname/Name as **SULLA NADPI GANGARAM**

NTZ-324940

CHANGE OF NAME

★I, **SUJATHA SOLLA** W/o. **SULLA GANGADHAR**, R/o. H.No.1-10/2, Bejjora, (M) Bheemgal, (D) Nzb. Changed my Surname/Name as **SULLA SUJATHA**

NTZ-324940

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నీట్ ప్రశ్నాపత్రం లీక్

కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే..

ఎల్లారెడ్డి, జూన్ 21: నీట్ ప్రశ్నా పత్రం లీక్ కావడం బీజేపీ ప్రభుత్వ వైఫల్యమేనని కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు అన్నా రు. ఎల్లారెడ్డిలోని గాంధీచౌక్‌లో శుక్రవారం నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పరీక్ష నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుర్మ సాయిబాబా, చెన్న లక్ష్మణ్, కుడుముల సత్యం, నాగం గోపీ కృష్ణ, వినోద్ గౌడ్, సంతోష్, సిద్ధూ, గఫార్, ఎన్ఎస్‌యూఐ నాయకుడు నాగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేస్తున్న కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు

పెద్దచెరువును సుందరీకరిస్తాం

ఎల్లారెడ్డి రూరల్, జూన్ 21: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావ్ ఆదేశాల మేరకు పెద్దచెరువు కట్టను సుందరీకరిస్తామని మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, కమిషనర్ శ్రీహరిరాజు అన్నారు. ఈమేరకు వారు చెరువు కట్టను శుక్రవారం పరిశీలించారు. సుందరీకరణలో భాగంగా ట్యాంక్ బండ్, వాక్ వే, పిల్లల కోసం ఆట వస్తువులను ఏర్పాటుచేయడానికి అనువైన స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే పనులను ప్రారంభించి పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళిక రూపొందించనున్నట్లు వారు తెలిపారు. వారితోపాటు ఏఈ వినోద్ తదతరులు ఉన్నారు.

అటవీ భూములు ఆక్రమిస్తే చర్యలు

ఎల్లారెడ్డి, జూన్ 21: పోడు భూములు ఉన్న వారికి ఇబ్బంది కలిగించొద్దని, అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు ఉండాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. ఎల్లారెడ్డిలోని క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులతో ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు కల్తీ లేకుండా విక్రయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ దవాఖానలో మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. అనంతరం మున్సిపాలిటీ, ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్షలు నిర్వహించారు.

ఎల్లారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్

ఖరగ్‌పూర్ ఐఐటీలో సీటు సాధించిన గిరిజన విద్యార్థి

లింగంపేట, జూన్ 21: మండలంలోని ఎక్కపల్లి తండాకు చెందిన సబావత్ అరుణ్‌సింగ్ ఖరగ్‌పూర్‌లో ఐఐటీ సీటు సాధించినట్లు తండావాసులు శుక్రవారం తెలిపారు. జేఈఈ మెయిన్స్ కోసం నిర్వహించిన పరీక్షలో అరుణ్‌సింగ్ ఆల్ ఇండియా స్థాయిలో 135వ ర్యాంకు సాధించాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అతడిని తండావాసులు అభినందించారు.

ఆయిల్ పామ్ సాగులో అధిక లాభాలు

భిక్కనూరు, జూన్ 21 : ఆయిల్ పామ్ తోటలు సాగు చేస్తే అధిక లాభాలు వస్తాయని విశ్వతేజ్ ఆయిల్ పామ్ ప్రాజెక్టు మేనేజర్ అశోక్ తెలిపారు. భిక్కనూరు మండలం లక్ష్మీదేవునిపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ పంటల సాగులో అంతర పంట సాగు, లాభాల గురించి ఆయన వివారించారు. విశ్వ తేజ్ ఆయిల్ పామ్ ప్రాజెక్టు సభ్యులు సత్యనారాయణ, పవన్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

కామారెడ్డి, జూన్ 21 : జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీలోని